మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# గంజాయి సాగుచేస్తే భూమి జప్తు చేస్తాం

- మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
- మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి
- నార్కోటిక్ కో ఆర్డినేషన్ డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీ సమావేశంలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి
- డ్రగ్స్‌పై ఉక్కుపాదం : ఎస్పీ డి. జానకి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 31 ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాల నియంత్రణకు జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో కలెక్టర్ మాట్లాడుతూ రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వ్యవధిలో ఎలాంటి పాన్‌షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఉండడానికి వీలులేదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెలవారి పేరంట్ టీచర్ మీటింగ్‌లో భాగంగా డ్రగ్ నిర్మూలన గురించి చర్చించాలని, విద్యార్థులు ఎవరైనా డ్రగ్‌కు అలవాటు పడుతున్నారా అని, వారి కదలికలను గమనించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్ళు ఉన్నట్లయితే అధికారులకు తెలియజేయాలని, విద్యార్థులు డ్రగ్ బానిసలైతే డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుంది అన్నారు. డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్ తమ తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతినెల పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు సూచించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతర్ పంటగా వేసిన సంబంధిత రైతుల భూమిని జప్తు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లయితే జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712659360కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. అనంతరం ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకోవడం వలన గంజాయి, డ్రగ్ సంబంధిత తదితర నేరాలలో సత్ఫలితాలు రాబట్టవచ్చన్నారు. డ్రగ్ నిర్మూలనకై జిల్లా పోలీస్ శాఖ తరపున వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సోషల్ మీడియా పోస్టర్ల ద్వారా చైతన్యపరచడం జరుగుతుందని అన్నారు. డ్రగ్, గంజాయి సాగు, అక్రమ రవాణపై జిల్లా పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతూ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్ళు ఉన్నట్లయితే జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712659360కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సేవలు 24/7 అందుబాటులో ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్‌రెడ్డి,మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి జరీనాబేగం, డిఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతో పాటు సామాజిక సేవ

**పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. బాబూరావు పదవి విరమణ సన్మానంలో కలెక్టర్ విజయేంద్రబోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 31 ప్రభాతవార్త :** పరిశ్రమల శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి మంచి అధికారిగా వి.బాబూరావు అందరి మన్ననలు పొందారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో మయూరి పార్కులో సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. బాబూరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖలో అధికారిగా తన సర్వస్‌లో అంకితభావంతోపేదలకు ఉపయోగపడేలా ఎన్నో సేవలు అందించడమే కాక, సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం అభినందనీయం అన్నారు. ఉద్యోగ కాలంలో సర్వీస్‌లో చేరినప్పుడు ఉన్న ఉత్సాహం సర్వీస్ చివరి వరకు అదే స్ఫూర్తితో సేవలందించి ఉన్నతాధికారులు,ఉద్యోగులు, ప్రజల మన్ననలు పొందిన ఉత్తమ అధికారి బాబురావు అని అన్నారు. పదవి విరమణ అనంతరం తన భావి జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావులు మాట్లాడుతూ జిల్లా అధికారిగా నిజా యితీగా పనిచేసిన ఉత్తమ అధికారి బాబురావు అని కొనియాడారు. మహబూబ్‌నగర్ పరిశ్రమలశాఖ జనరల్‌మేనేజర్‌గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన వి. బాబు రావు 34 సంవత్సరాలుగాశాఖలో అధికారులు,సిబ్బంది, ప్రజలతో మమేకమైఉత్తమ సేవలు అందించారని పలువురు అధికారులు, ఉద్యోగులు,మిత్రులు కొనియాడారు. కార్యక్రమంలో బాబురావు పని చేసిన నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలనుండి అధికారులు, మిత్రులు, బంధుగణం విచ్చేసి ఘనంగా శాలువాలు,పుష్పగుచ్ఛాలతో బాబురావు దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే రిటైర్డ్ సిజిఎం భరత్ భూషణ్, జిల్లా అధికారులు పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, డిఆర్‌డిఓ నర్సింహులు, డిపిఆర్‌ఓ శ్రీనివాస్, డిసిఓ పద్మ, టిజిఓ అసోసియేషన్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు గోనె మోహన్‌రావు, ఆర్. శ్రీనివాసమూర్తి, చేనేత శాఖ ఏడి బాబు,ఎల్‌డిఎం భాస్కర్, సమాచార డిప్యూటి ఈఈ ఇస్రా, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, మత్స్యశాఖ అధికారి చరిత పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

# మానవ హక్కులకు భంగం కలిగించవద్దు



మానవ హక్కులపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఆర్.శేఖర్

**చిన్నచింతకుంట,జులై 31 ప్రభాతవార్త:** గ్రామాలలో మానవ హక్కులకు భంగం కలిగించవద్దని ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానిక ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. బుధవారం ప్రతినెల చివరి రోజున సివిల్ రైట్స్‌డే సందర్భంగా ఉంద్యాల గ్రామంలో ప్రజలతో ప్రత్యేక సమావేశాన్ని గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రధాన కూడలిలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సూచించారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకై గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. 15 రోజులలో గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు ఎస్సైకి తెలిపారు. సమావేశంలో ఆర్ఐ శశికిరణ్, పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి...**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు చెడు అలవాట్ల వల్ల కలిగే అనర్థాలపై ఎస్సై ఆర్.శేఖర్ అవగాహన కల్పించారు. చదువుపై ప్రత్యేక దృష్టి సారించి చక్కగా చదువుకొని ఇటు కాలేజీకి అటు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నేటి యువత డ్రగ్స్‌కు బానిసై తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని అలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

-నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



వాలీబాల్ ఆడుతున్న జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఓల్డ్ హెడ్ క్వార్టర్‌లో ఉన్న పరేడ్ గ్రౌండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును జిల్లా ఎస్పీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిరు సదరు పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మనిషికి మంచి ఆయురారోగ్యాలను కలిగిస్తాయని, ఏదో ఒక క్రీడను రోజు ఆడటం వల్ల మంచి ఆరోగ్యాని్న కలిగి ఉంటామన్నారు. క్రీడల వల్ల శారీరక ధారుద్యం పెంపొందుతుందని, విధి నిర్వహణలో నిమగ్నమయ్యే పోలీసులకు దొరికిన కొద్ది సమయంలో క్రీడలు ఆడి శారీరక సామర్థ్యాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాస్,సీఐ కనకయ్య, ఎస్ఐలు గోవర్ధన్, నరేందర్‌రెడ్డి, ఆర్ఎస్ఐ గౌస్‌పాషతో పాటు దాదాపు 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తగా ఉండాలి

-జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ ఆధ్వర్యంలో షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్. రామేశ్వర్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు పాల్పడవద్దన్నారు. విద్యార్థినులు సోషల్ మీడియా వాడకంపై, బాలికల చైల్డ్ ప్రొటెక్షన్ గురించి ఇంటర్నెట్ వాడుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డైల్ 100 యొక్క ప్రాముఖ్యత గురించి అపత్కర సమయంలో ఉమెన్స్ సేఫ్టీ వింగ్ రూపొందించిన టీ సేఫ్ ఎలా ఉపయోగపడుతుందని, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించారు. ఏదైన ఆపద వచ్చినప్పుడు పోలీసులను సంప్రదించాలన్నారు. షీ టీం సేవలు ఎల్లప్పుడు బాధితులకు అందుబాటులో ఉంటారని, ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చునని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో షీ టీం ఇన్‌చార్జి ఏఎస్ఐ టి.విజయలక్ష్మి, షీ టీం సభ్యులు ఉన్నారు.



వివరాలు 2లో..

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మంత్రాలయ పీఠాధిపతులు

# ఉగ్రకృష్ణమ్మ

- శ్రీశైలం 8గేట్లు ఎత్తివేత
- 884.50 అడుగులకు చేరిన నీటిమట్టం
- జూరాల నుంచి 41గేట్ల ద్వారా నీటి విడుదల
- కృష్ణా నదిపరీవాహక ప్రాంతాలు అప్రమత్తం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 31, ప్రభాతవార్త :** కృష్ణాజలాల శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మకు వరద పోటెత్తడంతో బుధవారం సాయంత్రం 6గంటలకు 2,92,813క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు అయింది. జూరాల స్పిల్ వే ద్వారా 2,58,285క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 19,272క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 16,256 క్యూసెక్కులు శ్రీశైలానికి వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885అడుగులు, 215.807టీఎంసీలు కాగా ప్రస్తుతం 884.50అడుగులకు చేరగా 212.9198 టీఎంసీలకు చేరింది. దీంతో ప్రాజెక్టు 8గేట్లను 10అడుగుల ఎత్తుకు తెరిచి దిగువకు నీటి విడుదల చేశారు. ఆంధ్రా పవర్ హౌస్‌కు24917,తెలంగాణ పవర్‌హౌజ్‌కు 35315 క్యూసెక్కుల నీటి విడుదల చేయగా గేట్ల ద్వారా దిగువకు 2,23,768 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల చేస్తున్నట్లు అధి కారులు తెలిపారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకుజలకళ సంతరించుకున్నది. కర్ణాటక ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తున్నది.

**జూరాల 39గేట్ల ద్వారా..**

జూరాల డ్యాంకు వరద ఉధృతంగా కొనసాగుతున్నది. బుధవారం సాయంత్రం 6గంటలకు అందిన సమాచారం మేరకు జూరాలకు 2,95,000 క్యూసెక్కుల వరద చేరగా 39గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా2,58,285 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 19వేల272 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.164టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల నుంచి నెట్టెంపాడు 750క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి 2,81,453 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదు అయింది.

**నిండుకుండల్లా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు..**

కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళను సంతరించుకున్నది. ఆల్మట్టి డ్యాంకు 3,41,944క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 3,50,000 వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీట్టి మట్టం 519.60మీటర్లు,123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 515 మీటర్లు,67.357 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది. నారాయణపూర్‌కు 3.35,000క్యూసెక్కుల వరద వస్తుండడంతో 30గేట్ల ద్వారా 3,22,788 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 489.88మీటర్ల నీట్టిమట్టం ఉన్నట్లు అధికారులు తెలిపారు.



శ్రీశైలం డ్యాం గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న నీరు

స్వంత నియోజకవర్గ అభివృద్ధిపై

# సీఎం ప్రత్యేక దృష్టి సారించాలి

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సూదిని జైపాల్‌రెడ్డి నామకరణం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, జూలై 31 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డికి కల్వకుర్తి స్వంత నియోజకవర్గం కావడంతో నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో కల్వకుర్తి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ మంజూరు చేయడాన్ని హర్షిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూదిని జైపాల్‌రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా కొత్త చౌరస్తాలో ఆయన క్యాంస విగ్రహం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. 4సార్లు ఎమ్మెల్యే, 5 సార్లు ఎంపీ, రెండు సార్లు రాజ్యసభ సభ్యులుగా పనిచేసిన గొప్ప వ్యక్తి సూదిని జైపాల్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని, దానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సూదిని జైపాల్‌రెడ్డి పేరును నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి కల్వకుర్తి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పర్చాలన్నారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్ని పూర్తి చేసి ప్రజలకు సాగునీరు అందించాలన్నారు. విలేకరుల సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌గౌడ్, కౌన్సిలర్లుసూర్యప్రకాష్‌రావు, నూనె శ్రీనివాస్‌యాదమ్మ, మనోహర్‌రెడ్డి,ఎంపీటీసీ కడాలసంతోష మల్లేష్,నాయకులు ఆంజనేయులు,గణేష్,బాలయ్య, కిశోర్, లింగం, దారమోని గణేష్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# ముమ్మరంగా సభ్యత్వ నమోదు

**దేవరకద్ర,జులై 31 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యల సాధనలో పిఆర్‌టియు టిఎస్ ముందంజలో ఉంటుందని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రఘురాంరెడ్డి అన్నారు. పిఆర్‌టియు టిఎస్ దేవరకద్ర మండల శాఖ అధ్యక్షులు జి. అంజయ్య, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని లక్ష్మిపల్లి, బస్వాయిపల్లి, గోపన్‌పల్లి, దేవరకద్ర బాలుర, బాలికల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలతో పాటు లక్ష్మిపల్లి, దేవరకద్ర ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో రఘురాంరెడ్డి మాట్లా డుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్‌టియు పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సాధించగలిగామని అన్నారు. ఆగస్టు 2న హైద్రాబాద్‌లో నిర్వ హించే సిఎం రేవంత్‌రెడ్డి సభకు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 5 డిఎలను, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని జిఓ నంబర్ 11,12లనులను అనుసరించి బిఈడి అర్హత కలిగిన వారికి పిఎస్‌హెచ్‌ఎంలుగా పదోన్న తులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసి యేట్‌అధ్యక్షులు బుచ్చారెడ్డి,అశ్విని చంద్రశేఖర్, దేవరకద్ర,కౌకుంట్లమండల బాధ్యులుఅంజయ్య, రఘువర్ధన్‌రెడ్డి, పురెందర్‌రెడ్డి, శ్రీకాంత్, మోహన్ బాబు, సుందర్‌కుమార్ పాల్గొన్నారు.

# సంగంబండ రిజర్వాయర్‌ను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



సంగంబండ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్

**మక్తల్,జులై 31 ప్రభాతవార్త:** రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ మండలంలోని సంగంబండ వద్ద నిర్మించిన సంగంబండ రిజర్వాయర్‌ను బుధవారం నారాయణపేట ట్రైనీ కలెక్టర్ గరీమ నురుల్లా సందర్శించి, నీటి నిల్వ, కాల్వల ద్వారా నీటి విడుదలను పరిశీలించారు. ఆయకట్టు భూములకు సాగునీరు అందించే విషయమై ఇరిగేషన్ అధికారుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సంజీవ్‌ప్రసాద్, డిఈఈ కె. సురేష్, ఏఈఈ హమీద్, ఎంపిఓ రహమతోద్దిన్, మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి పాల్గొన్నారు.

# సమయానికి బస్సు నడిపించాలని విద్యార్థుల ఆందోళన

**గద్వాల,జులై 31ప్రభాతవార్త:** గద్వాల నుంచి రాయచూర్‌కు సరైన సమయానికి బస్సు నడపాలని విద్యార్థులు ఆందోళనచేశారు. కాలేజీలు, పాఠశాలలు వదిలే సమయానికి బస్సులు రావడం లేదని, వర్షాకాలం బస్టాండ్‌లో వేటింగ్ చేయడంతో ఇంటి ఆలస్యంగా వెళుతు న్నామని, తడిసి వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.సరైన సమయానికి బస్సులు నడపాలని డిపో ముందు నిరసన చేపట్టారు.



బస్సులు నడపాలని డిపో ఎదుట నిరసన చేస్తున్న విద్యార్థులు

## క్షయవ్యాధి గుర్తించేందుకు క్యాంపు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**దేవరకద్ర,జులై 31 ప్రభాతవార్త:** జిల్లా వైద్యారోగ్య అధికారి, టిబి నివారణ అధికారి డా. ఎండి రఫీక్ ఆదేశానుసారం బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో బస్వాయిపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో హాజిలాపూర్ గ్రామంలో క్షయవ్యాధి అనుమానితులను గుర్తించేందుకు (ఆక్టివ్ కేస్ ఫైండింగ్) క్యాంప్ నిర్వహించారు. క్యాంపులో భాగంగా మొత్తం 83 మంది అనుమానితులను ఎక్స్‌రే తీయడం, 23 మంది అనుమానితులకు కళ్లే (స్పుటం) పరీక్ష నిర్వహించారు. క్యాంపులో వైద్య సిబ్బంది బాలరాజు (ఎస్‌టిఎల్‌ఎస్), సత్యనారాయణగౌడ్ (ఎస్‌టిఎస్), ఐసిఎంఆర్ మల్లేష్‌గిరి గ్రామ పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, స్థానిక ఎఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు ఇందిర హాజిలాపూర్ పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం



ఉప్పునుంతల తహసీల్దార్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**ఉప్పునుంతల,జులై 31 ప్రభాతవార్త:** మండలానికి నూతనంగా వచ్చిన తహసిల్దార్ సునిత ఇటీవల ఉప్పునుంతల తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. దీంతో బిఆర్ఎస్ మండల నాయకులు బుధవారం తహసిల్దార్ సునితను ఘనంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, అచ్చంపేట పాల శీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, తిప్పాపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు సర్వేశ్వర్‌లు ఉన్నారు.

## సీనియర్ నెట్‌బాల్ పోటీలలో విద్యార్థి ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

**జడ్చర్ల, జులై 31 ప్రభాతవార్త:** తెలంగాణా అల్పసంఖ్యాకుల బాలుర గురకుల పాఠశాల, జడ్చర్లకు చెందిన 10వ తరగతి విద్యార్థి జె. జశ్వంత్ సీనియర్ నెట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచాడు. ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని బీవాని పట్టణంలో పోటీలు నిర్వహించారు. పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున విద్యార్థి జశ్వంత్ పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాడు. ప్రతిభ కనబర్చిన విద్యార్థి జశ్వంత్‌ను ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త ఖాజా బాహాొద్దిన్, అకాడమిక్ కోఆర్డినేటర్లు మహ్మద్ జహీరుద్దిన్, మహ్మద్ సలీముద్దిన్, పాఠశాల ప్రిన్సిపాల్ పారిజాత, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది విద్యార్థినిని అభినందించారు.

## క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం



**ఉట్కూర్,జులై 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ వీధిలో నివాసముంటున్న దుంప నరసింహులు మేస్త్రీ గత కొద్ది రోజుల నుండి పేగు క్యాన్సర్ వ్యాధి బారిన పడి ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాడు. విషయం తెలుసుకున్న పిల్లికళ్ల రామకృష్ణ ఉపాధ్యాయుడు వారి అమ్మానాన్న పిల్లికళ్ళ జయశ్రీ వెంకట్రాములు చేతుల మీదుగా అనారోగ్యానికి గురైన నరసింహులు ఆరోగ్యం మెరుగుపడాలని 5 వేల రూపాయల చెక్కును భానుచందర్ చేతుల మీదుగా అందజేశారు.

## గ్రామాలలో సోదర భావంతో కలిసి ఉండాలి



చాగాపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేష్

**ఇటిక్యాల జులై 31 ప్రభాతవార్త:** గ్రామాలలో అన్ని కులాల వారు సోదర భావంతో అన్నదమ్ముల్లాగా కలిసి ఉండాలని ఎస్సై వెంకటేష్,ఆర్ ఐ.భీమ్ సెన్ రావు .గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .బుధవారం పౌర హక్కుల దినం సందర్భంగా మండల పరిధిలోని చాగాపురం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యలయం వద్ద గ్రామ పెద్దలు గ్రామస్తులతో సమావేశమయ్యారు.ఎస్సై వెంకటేష్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి సోదర భావంతో మెలగాలని కుల వివక్షత చూపరాదని అందరూ సమానమేనని గ్రామ ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఈశ్వరి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

**ఇటిక్యాల జులై 31 ప్రభాత వార్త:** గద్వాల జిల్లాలో ఉన్న రోగులకు, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మంగళవారం జిల్లా ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ సిద్దప్పను డాక్టర్ ప్రేమ్ కుమార్ కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా కార్యాలయంలో డా.ప్రేమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించేందుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రతి పల్లెకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అలాగే జిల్లా ఆసుపత్రి మండల కేంద్రాలలో ఉన్న ఆసుపత్రుల్లో పల్లె దవాఖానలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని, ప్రతి టెస్టులను గవర్నమెంటు ఆసుపత్రిలోని ల్యాబ్‌లో మాత్రమేచెయ్యాలని, గర్భిణీ, బాలింతలు, డయాలసీస్, షుగర్, బిపి, టీబి, వ్యాధి గ్రస్తులకు క్రమంగా పరీక్షలు జరుపుతూ వారి ఆరోగ్యం కాపాడాలని,ఆసుపత్రులలోకాంట్రాక్టు,అవుట్‌సోర్సింగ్ ద్వారా పని చేస్తున్న వైద్య సిబ్బం దిని ల్యాబ్ టెక్నిషియన్, 2వ ఏఎన్ఎం లను పర్మనెంట్ చెయ్యాలని, సమా న పనికిసమానవేతనం ఇవ్వాలనిఉద్యోగ భద్రతా కల్పించాలని జిల్లా ఇంచార్జి వైద్యాధికారి సిద్దప్పకు డాక్టర్ ప్రేమ్ కుమార్ వినతిపత్రం సమర్పించారు.



జిల్లా ఇంఛార్జి వైద్యాధికారిని కలిసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చిన డాక్టర్ ప్రేమ్‌కుమార్

## రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

**ఉట్కూర్,జులై 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని సిపిఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు ఈశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్లో కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్లు, ఇళ్లస్థలాలు, రైతు భరోసా, ధరణి సమస్యల అమలుకై ఆగస్టు 1న తహసిల్దార్ కార్యాలయం వద్ద 8న కలెక్టర్ కార్యాలయం వద్ద 21న అసెంబ్లీ ప్రాంగణంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. డివిజన్ కార్యదర్శి ఎం.సలీం మాట్లాడుతూ అనేక సమస్యల నుంచి పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని పిల్లలు పెరిగి పెద్దవారై పెండ్లిలై వేరుపడి ఇరుకుగా బతుకుతున్నారని వాగ్దానాలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ వాగ్దానంలో రైతాంగ రుణాలను రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై, ఆగస్టు నెలలోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికి రైతు భరోసా అందాలని, 20 ఎకరాలలోపు ఉన్న వారిని ఎంపికచేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12వేల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, స్కాలర్‌షిప్‌ను, ఫీజు రియాంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి, జాబు క్యాలెండర్ విడుదల చేయాలని సాగుదారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ మక్తల్ డివిజన్ నాయకులు ఎస్.కిరణ్, భగవంతు, వెంకట్‌రెడ్డి, రామాంజనేయులు, కృష్ణయ్య, భాస్కర్, వై.రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకులు ఈశ్వర్

## టీచర్ల సమస్యల సాధనలో పిఆర్‌టియు టిఎస్ ముందంజ

● జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రఘురాంరెడ్డి ● దేవరకద్ర మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు

**దేవరకద్ర,జులై 31 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యల సాధనలో పిఆర్‌టియు టిఎస్ ముందంజలో ఉంటుందని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రఘురాంరెడ్డి అన్నారు. పిఆర్‌టియు టిఎస్ దేవరకద్ర మండల శాఖ అధ్యక్షులు జి. అంజయ్య, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని లక్ష్మిపల్లి, బస్వాయిపల్లి, గోపన్‌పల్లి, దేవరకద్ర బాలుర, బాలికల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలతో పాటు లక్ష్మిపల్లి, దేవరకద్ర ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్‌టియు పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సాధించగలిగామని అన్నారు. ఆగస్టు 2న హైద్రాబాద్‌లో నిర్వహించే సిఎం రేవంత్‌రెడ్డి సభకు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 5 డిఎలను, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని జిఓ నంబర్ 11,12లను అనుసరించి బిఈడి అర్హత కలిగిన వారికి పిఎస్‌హెచ్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్అధ్యక్షులు బుచ్చారెడ్డి,అశ్విని చంద్రశేఖర్, దేవరకద్ర, కౌకుంట్ల మండల బాధ్యులు అంజయ్య, రఘువర్ధన్‌రెడ్డి, పురెందర్‌రెడ్డి, శ్రీకాంత్, మోహన్ బాబు, సుందర్‌కుమార్, అబ్దుల్‌ఖాదర్ పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు అందజేస్తున్న దృశ్యం

## ప్రైవేట్ దవాఖానాలు వద్దు.. ప్రభుత్వ దవాఖానాలే ముద్దు

● డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కృష్ణ ● తాటిపర్తి ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌ఓ..

**భూత్పూర్,జులై31,ప్రభాతవార్త:** ప్రభుత్వ దవాఖానాలలో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని,ప్రజలు ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లకుండా ప్రభుత్వ దవాఖాలలో మాత్రమే వైద్యం చేయించుకోవాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ అన్నారు.భూత్పూర్ మండలం తాటిపర్తిలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో కొందరు ఆర్ఎంపీలు డాక్టర్లమని బోర్డులు తగిలించుకుంటూ,అమాయకులైన ప్రజల్ని మోసం చేస్తూ వారి వద్ద నుంచి ఎక్కువ మొత్తం డబ్బులు గుంజుతున్నారని డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆవేదన వ్యక్తం చేశారు.తలకు మించిన వైద్యం చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓడాక్టర్ కృష్ణ ఆరోగ్యఉపకేంద్రంలో నమోదైన సహజ ప్రసూతి రికార్డులు,చిన్న పిల్లల ఇమ్యూ నైజేషన్ వంటి రికార్డులను డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ కృష్ణ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్ ఇతర వైద్య సిబ్బంధి పాల్గొన్నారు.



తాటిపర్తిలోని హెల్త్ సబ్‌సెంటర్‌ను తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కృష్ణ



పదవి విరమణ పొందిన గోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## పదవి విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం

**మక్తల్‌టౌన్,జులై 31 ప్రభాతవార్త:** దాసరిదొడ్డి ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జి. గోపాల్ ఉద్యోగ విరమణ సభ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ ఉద్యోగ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా పిఆర్‌టియు టిఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహా ఒడ్డి, యాదగిరి, జనార్ధన్‌రెడ్డి, అధ్యక్షులు తిరుపతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైన ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి వారిని సర్వతోముఖాభివృద్ధిగి తీర్చి దిద్ది నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న జి. గోపాల్ అంటే అందరికి ఆత్మీ యుడని, పెద్దలు,పిల్లలు అందరితో ఆప్యాయంగా చిరునవ్వు పలకరింపుతో అందరి మన్ననలు పొందారని తన ఉద్యోగ జీవితంలో నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ అనే నాలుగు లక్షణాలను తూచ తప్పకుండాపాటించిన వాడని,ఒక మాటలో చెప్పాలంటే సమయ పాలనకు మారుపేరే మన గోపాలుడని కొనియాడారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డిలతో పాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు అనిల్‌గౌడ్, మాజీ విద్యాధికారి లక్ష్మీనారాయణ, పిఆర్‌టియు మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రూప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ విభీషణ్, కుమార్‌ప్రహ్లాద్, తపస్ మండలఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిందర్,రాకేష్‌లతో పాటు యుటి ఎఫ్, ఎస్‌టియు టిఎస్ తదిత ర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని జయప్రదం చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తికి 2 రోజులు జైలు శిక్ష

**వెల్దండ, జులై 31 ప్రభాతవార్త:** పోలీసుల తనిఖీల్లో భాగంగా గత నెల 26వ తేదీన మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఆమనగల్లు మండలం ఖానాపురం గ్రామానికి చెందిన వరికుప్పల రాజు డ్రంక్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.బుధవారం కల్వకుర్తి న్యాయమూర్తి కేసు విచారించి ముద్దాయి రాజుకు 2 రోజుల పాటు శిక్ష విధించినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు ఉంటాయని ఎస్ఐ తెలిపారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**గద్వాల,జులై31,ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎర్‌డిఎస్ కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జమ్మిచేడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల్య వివాహాలు బాల కార్మికులపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ధనలక్ష్మీ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు .18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని 14 సంవత్సరాల లోపు పిల్లలను బడిలో ఉంచాలని,పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏంజెల్,సూపర్వైజర్ విజయభాస్కర్,ఏఎన్‌యం శోభారాణి.ఆశ వర్కర్లు అంగన్వాడీలు,గ్రామ ప్రజలు హాజరయ్యారు.గ్రామ ప్రజల చేత బాల్యవివాహాలు ,బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.



## బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులు

**వెల్దండ, జులై31 ప్రభాతవార్త:** వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వర్తిస్తున్న 12 మంది పంచాయతీ కార్యదర్శులు సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారు. 8 మంది కార్యదర్శులు ఇతర మండలాలకు బదిలీ కాగా, మిగతా 4 నలుగురు కార్యదర్శులు మండలంలోని వేరు గ్రామాలకు బదిలీయ్యారు. వెల్దండ మండలంలోని లింగారెడ్డిపల్లి,పల్గుతాండ, నగరగడ్డతాండ, చెదురుపల్లి,శంకర్‌కొండతాండ, సిలోనిబావి తాండ, చౌదర్‌పల్లి, పోచమ్మగడ్డతండాల కార్యదర్శులు ఇతర మండలాలకు బదిలీ కాగా, గుండాల, తిమ్మినోనిపల్లి, నారాయణపూర్ తాండ, మర్రిగుంతతాండల కార్యదర్శులు మండలంలోని ఆయా గ్రామాలకు బదిలీ అయినట్లు ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి తెలిపారు. బదిలీ అయిన కార్యదర్శుల స్థానంలో కొత్త కార్యదర్శులు బాధ్యతలు చేపట్టారు.

## కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం



బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

**మక్తల్,జులై 31 ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించడంపై అచల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఎఐపికెఎస్) ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు కిరణ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి తక్షణమే నిధులను పెంచి మరోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలన్నారు.అలాగే రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎఐపికెఎస్ జిల్లా అధ్యక్షులుభగవంతు, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎజి భుట్టో పివైఎల్ జిల్లాఅధ్యక్షులుఈశ్వర్,పిడిఎస్‌యురాష్ట్రఉపాధ్యక్షులుభాస్కర్ పాల్గొన్నారు.

## కెజిబివికి మైక్‌సెల్ వితరణ

**మక్తల్,జులై 31 ప్రభాతవార్త:** పట్టణంలోని సంగంబండ రోడ్డులో గల కెజిబివిలో చదువుకునే పేద విద్యార్థుల సౌకర్యార్థం మాజీ జడ్పీటిసి గవినోళ్ల లక్ష్మారెడ్డి, ప్రముఖ వ్యాపారి బిలకంటి రాములు బుధవారం రూ. 25 వేల విలువ గల మైక్‌సెట్‌ను అందించారు. ఈ మేరకు పాఠశాలలో ఏర్పాటు చేసినకార్యక్రమంలో ప్రిన్సిపల్ రాధికకు మైక్‌సెట్‌ను అందించారు. భవిష్యత్తులోనూ పాఠశాల విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రాజురెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్ల పెంపుపై ధ్యాసేది: మాజీ ఎంపిటిసి

**మక్తల్,జులై 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవ్వా తాతల పింఛన్ల పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ధ్యాస లేదని, దీంతో లక్షలాది మంది లబ్దిదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపిటిసి జి. బలరాంరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి వారితో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ,గెలిచిన తర్వాత ఆ విషయాన్ని గాలికి వదిలేసిందన్నారు. తక్షణమే పింఛన్ల పెంపు చేపట్టాలని లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడుతామన్నారు. అలాగే రుణమాఫీ విషయంలో రైతులు పూర్తిగా గందరగోళంలో ఉన్నారన్నారు. అందుకే ప్రతి రైతు రుణాన్ని పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



జి. బలరాంరెడ్డి, మాజీ ఎంపిటిసి

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మంత్రాలయ పీఠాధిపతులు



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మంత్రాలయ పీఠాధిపతులు, చిత్రంలో ఎమ్మెల్యేలు

**మక్తల్ టౌన్,జులై 31 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని జుబ్లిహిల్స్‌లో ముఖ్యమంత్రి నివాసంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ గురు రాఘవేంద్ర మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ గురువు ఆశీర్వాద వచనాలతో ముఖ్యమంత్రిని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన అందించే విధంగా అన్ని విధాల భగవంతుని శ్రీ గురు రాఘవేంద్రుని ఆశీర్వాదాలు ఉండాలని, ఏకాదశి పర్వదినం రోజున రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ వారు ఆశీర్వదించారు. మంత్రాలయం పీఠాధిపతి వారిచే సీఎంకు రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాల భగవంతుని శ్రీ గురు రాఘవేంద్రుని ఆశీర్వాదాలు ఉండాలని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆశీర్వాదాలుఇప్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిలు ఉన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఉట్కూర్,జులై 31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద ఆసక్తి కలిగి ఉన్న చిన్న, సన్నకారు రైతుల నుంచి పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు ఇవ్వాలని ఎంపిడిఓ ధనుంజయగౌడ్ తెలియజేశారు. రైతులు మామిడి, బత్తాయి, జామ, నిమ్మ, కొబ్బరి, మునగ, ఈత వంటి తోటలు పెట్టేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులకు బోర్‌గాని, బావి ద్వారాగాని నీటి వసతి తప్పనిసరిగా ఉండాలని మామిడి, బత్తాయి, జామ, నిమ్మలకు మూడు సంవత్సరాల వరకు,కొబ్బరి,ఈత, డ్రాగన్ ఫ్రూట్ రెండు సంవత్స రాల వరకుమునగ ఒక సంవత్సరం మెయింటెనెన్స్ ఉంటుందని వివరించారు. ఆసక్తి కలిగిన చిన్న,సన్నకారు రైతులుమండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులను, సాంకేతిక సహాయకులను సంప్రదించాలని ఎంపిడిఓ తెలిపారు.

## మన్యంకొండ దేవాలయాన్ని సందర్శించిన టిటిడి అధికారులు



**దేవరకద్ర,జులై 31 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ వెంకటేశ్వర దేవాలయ అభివృద్ధికై తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి వారి ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. అందులో భాగంగా బుధవారం దేవాలయాన్ని పర్యవేక్షించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానాల నుండి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నందిని,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యక్రమాలనిర్వాహకులు డా.ఉత్తరపల్లి రామాచార్యులు దేవాలయాన్ని సందర్శించారు. వారితో పాటు దేవాయానికి సంబంధించి దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త అళహరి మధుసూదన్, మన్యంకొండ దేవాలయ కార్యనిర్వహణాధికారి అండ్ ఎసి జి.శ్రీనివాసరావు,డిఈ శ్రీనివాస్‌శర్మ, ఏఈ కె.బాలయ్య, సూప రింటెండెంట్ నిత్యానందంలు పర్యవేక్షణ కార్యక్రమంలో పాల్గొని అలివేలు మంగమ్మ దేవాలయ అభివృద్ధికి సంబంధించిన వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానానికి సమర్పించారు.

## పదవి విరమణ పొందిన పోలీసు అధికారిని సత్కరించిన జిల్లా ఎస్పీ



**గద్వాల జులై 31 ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ .హెడ్ కానిస్టేబుల్ గా 34 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి నేడు పదవీ విరమణ చేసిన పి.విజయ్ భాస్కర్ రెడ్డి ని గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్ నందు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబాన్ని, వృత్తిని బ్యాలెన్స్ చేసుకుంటూ క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ సేవలు అందించడం గొప్ప విషయం అని, అందుకు ఆయన అందించడం గొప్పవిషయం అని,అందుకు ఆయన వెనుకుండి నడిపించిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పని సరి అని పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా తమ వంతు సహకారాం ఎల్లపుడు వుంటుందనితెలియజేశారు.గద్వాల్ రూరల్ ఎస్సై పర్వతాలు, సూపరింటెండ్స్ నాగేందర్.నయీం,హెడ్‌కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ షాప్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి



**పెబ్బేర్ జులై 31 ప్రభాత వార్త:** పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాము లు కుమారుడు వనం ప్రవీణ్ కుమార్ నూతన ఫర్టిలైజర్స్ షాప్‌ను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు.యువత తమ నైపుణ్యంతో స్వయం ఉపాధి పొందుతూ పలువురికి ఉద్యోగావకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్,వైస్ చైర్మన్ కర్రెస్వామి,దిలీప్ కుమార్ రెడ్డి,రాజశేఖర్ మేకల ఎల్లయ్య వడ్డె ఈశ్వర్ వడ్డే రమేష్ మాజీ సర్పంచ్ గోవిందు సత్యరెడ్డి వీరస్వామి పలువురు కౌన్సిలర్ నాయకులు పాల్గొన్నారు.

**డాయాలసిస్ పేషంట్‌ను పరామర్శించిన నిరంజన్‌రెడ్డి:** పెబ్బేరు పట్టణానికి చెందిన బి.ఆర్ ఎస్ నాయకులు నాగేశ్వి కిడ్నిలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గౌవర నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.మెరుగైన వైద్యంకోసం తన సహకారం ఉంటుందని అధైర్య పడవద్దు అని అన్నారు.నిరుపేదల కల డబల్ రూమ్స్ కోసం నిన్న కలెక్టర్ మాజీ మంత్రి భేటీ .నేడు క్షేత్రస్థాయిలో డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాల పరిశీలననిరంజన్ రెడ్డి ఈరోజు పెబ్బేరు మండలం పాతపల్లి ,గుమ్మడంలలో తన హయాములో మంజూరి చేయించిన పాతపల్లీలో 50,గుమ్మడంలో 100 డబల్ బెడ్ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గజ్వేల్ తర్వాత కెసిఆర్ ఒప్పించి అత్యధిక డబల్ బెడ్ రూమ్స్ మంజూరి చేయించినానని అన్నారు .అందులో భాగంగా గుమ్ముడం 100 ఇండ్లకు గత ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో నిధుల మంజూరి చేయించి కాంట్రాక్టర్ వెంటపడి పూర్తి చేయించామని చిన్న చిన్న మైనర్ పనులు మిగిలిపోయిన దశలో ఉన్నాయని అదేవిధంగా పాతపల్లి గ్రామములో 50 ఇండ్లను నిధులు మంజూరు ఇచ్చి స్లాబ్ వరకు పూర్తి చేసామని చెప్పారు .

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా నారాయణ ఎన్నిక



**వంగూరు, జూలై 31 ప్రభాతవార్త:** వంగూరు మండల ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా వెలుగు దినపత్రిక పాత్రికేయుడు వగ్గు నారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. బుధవారం వంగూరు మండల పాత్రికేయుల సమక్షంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా వగ్గు నారాయణను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన అధ్యక్షులు వగ్గు నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పాత్రికేయులకు రావాల్సిన ప్లాట్లు, హెల్త్ కార్డుల జారీ విషయంలో తన వంతు కృషి చేసి ప్రెస్‌క్లబ్ బృందానికి అండగా ఉంటానని ఆయన తెలిపారు.

## నేషనల్ అచీవ్‌మెంట్ టెస్టుపై శిక్షణ



నేషనల్ అచీవ్‌మెంట్ టెస్టుపై శిక్షణ పొందిన ఉపాధ్యాయులు

**బిజినేపల్లి, జూలై31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఒక్కరోజు నేషనల్ అచీవ్‌మెంట్ టెస్టుపై స్కూల్ కాంప్లెక్స్ జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణ నిర్వహించారు. ఒక్కరోజు శిక్షణలో భాగంగా నాస్ ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం నవంబర్‌లో విద్యార్థులకు నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ టెస్టులో భాగంగా మూడవ తరగతి, ఆరో తరగతి, 9వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడం కోసం ఉపాధ్యాయులు ఒకరోజు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీరాములు, పాలెం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, మంగనూరు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, గంగారం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌లు, రిసోర్స్ పర్సన్స్ శివకుమార్, వేణు, ఇద్రిష్, సుబ్బయ్య, సీఆర్పీలు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణ దారుడిపై చర్యలు తీసుకోవాలి

### కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

**బిజినపల్లి, జూలై 31 ప్రభాతవార్త:** నందివడ్డెమాన్ గ్రామంలో బలవంతంగా ప్రభుత్వ భూములను దళిత గిరిజన భూములను ఆక్రమించుకున్న భూ అక్రమ దారుడిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ శ్రీరాములుకు వినతి పత్రం అందించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు బాధితులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అవుసలోనికుంట శిఖం భూమిని ఆక్రమించుకొని దళిత గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఈ విషయంపై రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మండల కార్యదర్శి హనుమంతు, వీరస్వామి, శేఖర్, చిన్నయ్య, సుబ్బయ్య, రాములు పాల్గొన్నారు.

## అశ్విని సేవలు మరువలేనివి

### -మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్



పదవీ విరమణ పొందుతున్న అశ్విని సూర్యప్రకాష్ దంపతుల్ని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్, జూలై 31, ప్రభాతవార్త:** అశ్విని సూర్యప్రకాష్ సేవలు మరువలేనివని భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఫిజికల్ డైరెక్టర్(పీడీ)గా అశ్విని సూర్యప్రకాష్ గడిచిన మూడేళ్లుగా భూత్పూర్ ఉన్నత పాఠశాలలో సమర్థవంతంగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. అశ్విని సూర్యప్రకాష్ బుధవారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా పాఠశాలలో సహ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మానసభకు మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అశ్విని పీడీగా వచ్చిననాటి నుంచి పిల్లల్లో మంచి క్రమశిక్షణ అలవడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ పదవీ విరమణ గావించిన అశ్విని సూర్యప్రకాష్, అశ్విని శారద దంపతుల్ని చైర్మన్ శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ పుష్పలత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సువర్ణ, పాఠశాలహెచ్‌ఎం ఆనందమ్మ, ఉపాధ్యాయురాలు రేవతితో పాటు బీఆర్‌ఎస్ నాయకులు టి మురళిధర్ గౌడ్, గడ్డం ప్రేమ్, గడ్డం ప్రేమ్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఏడవకండి రా నాయనా..

- అప్పుచేసి ఇల్లు కట్టుకుంటున్నాం..
- జడ్చర్లలో బ్రహ్మానందం ఫొటోతో వెలసిన ఫ్లెక్సీలు
- ఐడియా అదుర్స్ అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు

**జడ్చర్ల, జూలై 31 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని జడ్చర్ల మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్నది. మున్సిపాలిటీ కేంద్రం జాతీయ రహదారి 44 వెళ్లడం, పోలేపల్లి సెజ్‌లో అతిపెద్ద ఫార్మా కంపెనీలు ఉండడంతో జడ్చర్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కూడా ఊతం అందుకున్నది. దీంతో మున్సిపాలిటీలో నూతనంగా ఇండ్లు నిర్మించేవారు కనీసం రెండు మూడు అంతస్తులు కట్టుకునేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా జడ్చర్లలో వెలసిన ఓ పోస్టర్ అందరినీ ఆకర్షిస్తున్నది. సినీ కమెడియన్ బ్రహ్మానందం ఫొటోతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అప్పుచేసి కడుతున్న ఏడవకండిరా బాబు అంటూ ముద్రించి నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లకు ఏర్పాటు చేయడంతో ఐడియా అదుర్స్ అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మినరసింహ కాలనీలో కొత్తగా నిర్మించిన ఇండ్లకు దిష్టిబొమ్మలా ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జడ్చర్లలో ట్రెండ్‌గా మారిందా అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు.



లక్ష్మీ నరసింహ కాలనీలో ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి

◆ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ

**గద్వాల, జూలై 31 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి లబ్ధిదారునకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు ,బుధవారం పట్టణంలోని మొదటి వార్డు నుండి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సర్వే ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు పక్క ఇల్లు అందించాలని ఉద్దేశంతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కేవలం కేటాయింపులతోనే సరిపుచ్చారని వారికి పంపిణీ చేయకుండా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు ఇల్లు లేని పేదలు వితంతువులు వికలాంఉలు వృద్ధులు అద్దె నివాసాలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో కొనసాగుతూ జీవనం కొనసాగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.సరైన సమయంలో లబ్ధిదారులకు ఇళ్లను కేటాయ్చికపోవడం వల్ల విలువైన ప్రజాధనం సమయం వృద్ధా అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు కేవలం రెండు పడకల గదులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని దీని వల్ల ఎవరికి మేలు జరుగుతున్నదని నిలదీశారు ఇప్పటికే కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని మరి కొన్ని చోట్ల కిటికీలు తలుపులను ధ్వంసం చేశారని ఇంకా నిర్లక్ష్యం చేస్తే మరింత శిథిలావస్థకు చేరి లబ్ధిదారులకు అందజేసిన ఇంటి మరమ్మతులకే పెద్ద మొత్తంలో ఖర్చు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.దీని వల్ల ఏటువంటి ప్రయోజనం ఉండదని జిల్లా అధికారి యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేపట్టాలని లేని పక్షంలో లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చలో కలెక్టర్ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆది, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.





పూరి గుడిసెలలో నివసిస్తున్న వారితో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

# రైతు భరోసా,రుణమాఫీ అమలులో పూర్తిగా విఫలం

● టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్

**బిజినపల్లి, జులై 31 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఉచిత పథకాల పేరుతో తీవ్రంగా మోసం చేసిందని టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. మండల కేంద్రంలో బుధవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగే ఆలోచనతో ఉన్నారని, రాబోయే రోజుల్లో మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఘర్ వాపసి అవుతారన్నారు. పాలన పట్ల రాష్ట్ర ప్రగతి పట్ల దృష్టి సారించాల్సిన ముఖ్యమంత్రి బ్లాక్ మెలింగ్ ప్రలోభాలతో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కోవడం ఎజెండాగా పెట్టుకున్నారని విమర్శించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలని చెప్పే రేవంత్‌రెడ్డిని దేనితో కొట్టాలని ప్రశ్నించారు.వ్యవసాయ పాలసీ రూపకల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,రైతు భరోసా రుణమాఫీ అమలులో అట్టర్ ప్లాప్ అయిందన్నారు. యావత్ తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని తిరిగి రైతు ఆత్మహత్యలు పెరగడం ఉదాహరణగా చెప్పుకొచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని అగౌరవపరిచారని విమర్శించారు. ఉచిత పథకాల పేరుతో రైతులు యువత మహిళలు విద్యార్థులను మోసం చేశారని, టిఆర్ఎస్ హయాంలో వేసిన 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే తామే ఉద్యోగాలు ఇచ్చామంటూ చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఎందరో రైతులు రుణాలు పొందితే కొందరికి మాత్రమే మాఫీ చేస్తూ రెన్యువల్ పేరుతో మోసం చేస్తుందన్నారు. పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలనిరైతులకు వెంటనే రైతుభరోసాను ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా దేశంలోనే మొట్ట మొదటిసారిగా 12 సార్లు రైతుబంధు అమలుచేసి చరిత్ర సృష్టించారన్నారు. రైతు కుటుంబానికి భరోసాగా ఉండాలని రైతు భీమా పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. తిరిగి తెలంగాణ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, పడిన ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటం టిఆర్ఎస్ అని వ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తీర్పు ఇవ్వబోతున్నారని చెప్పారు.సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు గోవిందు, నాగరాజు, రాముసాయక్, బొల్లంశివ, జహంగీరుద్దీన్, సిద్ధుల శివ పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బైకని శ్రీనివాస్ యాదవ్

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### - బీజేపీ మేడ్చల్ జిల్లా ఇంచార్జి నరేందర్‌రావు

**కల్వకుర్తి, జూలై 31 ప్రభాతవార్త:** రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి నరేందర్‌రావు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సురేందర్‌గౌడ్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి నరేందర్‌రావు హజరై మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో ఓటమిపై నూతన కమిటీలపై చర్చించినట్లు తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు వద్దకు తీసుకొని వెళ్లి ప్రజలను చైతన్యపర్చాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రధాన మంత్రి మోడీ గ్రామీణ ప్రాంతాలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు.స్కిల్ యూనివర్సిటీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచించి కల్వకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, నర్సిరెడ్డి, శేఖర్‌రెడ్డి, కృష్ణగౌడ్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ ఇన్‌చార్జిలు తదితరులు ఉన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ మేడ్చల్ జిల్లా ఇంఛార్జి నరేందర్‌రావు

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయి

**కల్వకుర్తిరూరల్, జూలై 31 ప్రభాతవార్త:** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయని ఎస్‌ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో నూతనంగా పలు కూడళ్లలో, దేవాలయం, పాఠశాల ప్రధాన రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ఎస్‌ఐ మాధవరెడ్డిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడిన, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే సీసీ కెమెరాల ద్వారా వారిని పట్టుకోవడానికి వీలు పడుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలఏర్పాటుకు కృషి చేసిన మాజీ సర్పంచ్ దామోదర్‌గౌడ్, ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు పుట్ట శేఖర్‌లను ఎస్‌ఐ అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మంగసత్యం, గ్రామస్తులు జంగయ్య, కృష్ణయ్య, ఖదీర్, భాస్కర్, రాజశేఖర్, చంద్రయ్య ఉన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ మాధవరెడ్డి

# ప్రభుత్వ పాఠశాలలకు సంపూర్ణ సహకారం

● భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు వెల్లడి ● లక్ష్మీపల్లి విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల వితరణ

**దేవరకద్ర, జులై 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి, పేద విద్యార్థుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందించనున్నట్లు భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ప్రతినిధులు వెల్లడించారు. పంచాయతీరాజ్ శాఖకు చెందిన విశ్రాంత చీఫ్ ఇంజనీర్ జి.విజయ్‌కుమార్ సహకారంతో భారత్ వికాస్ పరిషత్ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన వందమంది విద్యార్థులకు ఉచితంగా స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం అశ్వని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర సలహాదారులు జి.పాండురంగం, పాలమూరు శాఖ అధ్యక్షులు భూషణ్‌పాండే, కార్యదర్శి పుట్టి రమేష్ చందర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. భారతీయ సాంస్కృతిక, సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సమాజ సేవయే లక్ష్యంగా భారత్ వికాస్ పని చేస్తుందని అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు మరింతగా ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, బివిపి లాంటి సంస్థలు, దాతలు అందిస్తున్న చేయూతను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు.





విద్యార్థులకు ప్లేట్లు వితరణ చేసిన సభ్యులు

**పాఠశాల మాజీ సర్పంచ్ విరాళం...**

లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల ప్రగతికి ఆ గ్రామ మాజీసర్పంచ్ రాందేవ్‌రెడ్డి రూ. 5 వేలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం అశ్విని చంద్రశేఖర్‌కు చెక్కునుఅందజేశారు. పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ సేవలు అమోఘమని కొనియాడారు. లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు గతంలో గ్రంథాలయ పుస్తకాలు, ప్రస్తుతం విద్యార్థులందరికీ స్టీల్ ప్లేట్లు వితరణగా అందజేయడం అభినందనీయమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తున్న బివిపి ప్రతినిధులతో పాటు మాజీ సర్పంచ్‌లు రాందేవ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, విశ్వేశ్వరాచారిలను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు యతిరాజచారి, రాంచందర్, చంద్రుడు, వెంకటేశ్వరగుప్త, శంకరయ్య, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కెకె. శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ వాకిటి అరుణ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కరమైన సమాజం కోసం తల్లి పాలను ప్రోత్సహించాలి

◆ జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి

**గద్వాల, జులై 31 ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన సమాజం కోసం తల్లి పానలు ప్రోత్సహించేందుకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు 2024 కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహిళ, శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మండల గ్రామ స్తాయిలలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ , ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలని అన్నారు .ఆరోగ్య సదుపాయాలతో తల్లిపాలను ఇవ్వడంలో మద్దతు గురించి ఉన్న అంతరాలను తెలియజేయాలి తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానిక అమూల్యమైన సంపద అని, బిడ్డ యొక్క మానసిక,శారీరక వికాసం కోసం తల్లి పాలు ఎంతో ముఖ్యమని తెలిపారు.తల్లి పాల ద్వారా బిడ్డకు అత్యవసర పోషకాలు ,రోగ నిరోధక శక్తి లభిస్తాయి ఈవిషయాలను ప్రతి తల్లి, కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1నుండి 7 వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడి కేంద్రాలలో రోజువారీ కార్యక్రమాలుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు . చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు .1వ తేది గ్రామ వార్డు స్థాయిలో విఎచ్ఎస్ఎన్‌డి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడంపై అవగాహన కల్పించడం 2వ తేది నాడు 6 నెలల వరకు కేవలం తలిపాలు మాత్రమే ఇవ్వడంపైఅవగాహన కల్పించడం.3వతేది గ్రామ వార్డు స్థాయిలో అన్నప్రాసన అనుబంధ పోషకాహారం కార్యక్రమం నిర్వహిం చడం 5వ తేది 0-24 నెలల వయస్సు పిల్లల గృహ సందర్శనలు ,తల్లి పాలు ఇవ్వడం,పోషకాహారాం పాముఖ్యత 6వ తేదిన 6 నెలలలోపు పిల్లలుఉన్న గృహాల సందర్శనలు ,తల్లిపాలు ఇవ్వడం పద్ధతులు ,హ్యాండ్ వాష్ డెమోని స్ట్రేషన్ 7వ తేది గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాలతో సమావేశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా,గ్రామ,వార్డ్,మండలం,జిల్లా స్థాయిలో తల్లి పాలవాడకంపై అవగాహన కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు,పోస్టర్, ప్లకార్డులు ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని,ప్రజలు ఈ కార్యక్రమంలోపాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకొని, ఆరోగ్యకంమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె తెలియజేశారు.

## వివాహిత అదృశ్యం : కేసు నమోదు

**వెల్దండ, జూలై 31 ప్రభాతవార్త:** వెల్దండ మండలం గానుగట్టుతాండకు చెందిన రాత్లావత్ స్వప్న(28) తన ఇద్దరు పిల్లలతో కలిసి అదృశ్యమైనట్లు తండ్రి కొర్ర గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. వివరాల్లోకి వెళితే రాత్లావత్ స్వప్న పిల్లలు రక్షిత, విహాన్‌లతో కలిసి ఈ నెల 29న సాయంత్రం 5 గంటల సమయంలో ఎవ్వరికి చెప్పకుండా వెళ్లిపోయిందని స్వప్న తండ్రి కొర్ర గోపాల్ తెలిపారు. గత 2 రోజుల పాటు బంధువులు, చుట్టు ప్రక్కల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఫిర్యాదు చేయడంతో వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ముమ్మరంగా పెద్దగుట్టపై పనులు

- శ్రావణమాస ఉత్సవాలకు చకచకా ఏర్పాట్లు
- పర్యవేక్షిస్తున్న రంగనాయకుల స్వామి పరిరక్షణ కమిటీ సభ్యులు

**జడ్చర్ల, జులై 31 ప్రభాతవార్త:** బాదేపల్లి సమీపంలోని రంగనాయక స్వామి గుట్టపై ఆలయ పునరుద్ధరణ కోనేరు పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కథ కొన్ని రోజుల కిందట కోనేరును పూడ్చివేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆలయ పరిరక్షణ కమిటి ఏర్పాటు చేసి ఆలయ పూర్వ వైభవానికి కమిటీ సభ్యులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కమిటి అధ్యక్షుడు కాల్వరామ్‌రెడ్డి నిత్యం పండ్లను పర్యవేక్షిస్తున్నారు. కోనేరు పునరుద్ధరణతో పాటు మెట్లదారి వద్ద ఇరువైపులా చెట్ల తొలగింపు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. బుధవారం పట్టణానికి చెందిన ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి రంగనాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, సీనియర్ నాయకుడు బాదేపల్లి రంజిత్‌బాబు, ఆలయ పరిరక్షణ కమిటి సభ్యులు పట్టణ యువత, విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆలయం వద్దకు చేరుకొని మరమ్మతు పనులను పర్యవేక్షించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దశాబ్దాల కాలంగా శ్రావణమాసం ఉత్సవాలు గుట్టపై అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా శ్రావణమాస ఉత్సవాలు గుట్టపై జాతర బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ఆలయ ప్రదక్షణ కమిటి సభ్యులు కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు.







రంగనాయకస్వామి గుట్టవద్ద ముమ్మరంగా కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు





స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న రాంరెడ్డి, రంజిత్‌బాబు



బోనాలు ఊరేగిస్తున్న దృశ్యం

## ఘనంగా మహంకాళీ మాత ఉరేగింపు

**జోగిపేట, జూలై 31, ప్రభాతవార్త:** అషాడమాసం సందర్భంగా అందోల్, జోగిపేట మున్సిపాలిటీలోని పడమటగౌని వద్ద అంగరంగ వైభవంగా మహంకాళీ మాత ప్రతిమ ఊరేగింపు నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరీ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపు క్లాక్‌టవర్, గౌనిమీదుగా దేవాలయం వరకు చేరుకుంది. డోలు చప్పుళ్లతో జోగినిలు రెండంతస్తుల బొనంతో నృత్యం ప్రదర్శన, పోతరాజుల, నృత్యాలు, డిజె సౌండ్ పాటలకు అనుగుణంగా యువకులు ఆల పాటలతో ఘనంగా కొనసాగించారు. ఆ వార్డు మహిళలు ఉదయం ఇంటింటికి బోనాలు తీసి, అమ్మ వారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కే నాగరాజు (నాని) ప్రత్యేకంగా హైద్రాబాద్ నుండి తెప్పించిన కళాబృంధం ప్రత్యేక ఆకర్షిణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నాయకులు దశరత్, డాకురి అశోక్, వెంకటేశం, అంజనేయులు, నర్సింలు, ప్రభు, శ్రీధర్, వినయ్‌గౌడ్, మల్లేశం, రమేష్, సత్యం, రాకేష్,, శంకర్, శివకుమార్‌తో పాటు తదితరులున్నారు.

## ఉద్యోగులకు బదిలీలు తప్పవు : వెంకటయ్య



బదిలీపై వెళ్తున్న టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, జూలై 31, ప్రభాతవార్త :** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బదిలీ పై వెళ్లిన భూపాల్, శ్రీనివాస్, వినయ్‌ప్రకాష్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు తప్పవన్నారు. ఎక్కడికి వెళ్లిన అక్కడ విలువైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేందర్, ఉపాధ్యాయులు దయాసాగర్‌రెడ్డి, రవిశేఖర్, భాగ్యమ్మ, పీఈటీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్‌గౌడ్



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**మిరుదొడ్డి, జూలై 31, ప్రభాతవార్త :** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల లో మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు అధ్యక్షతన రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మెదక్ పార్లమెంట్‌సభ్యులు రఘునందన్‌రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి సూచన మేరకు బుధవారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రోశయ్య, నాయకులు మల్లేశం, లింగం, స్వామి,యాదగిరి, నందురెడ్డి, కర్ణాకర్, నర్సింలు, రవి పాల్గొన్నారు.

## రికార్డుల్లో ఇళ్ల నంబర్లు జోడించండి



ఎంపిడిఓకు వినతి పత్రం అందచేస్తున్న మాచ్నూర్ గ్రామస్థులు

**ఝరాసంగం, జూలై 31, ప్రభాతవార్త:** నివాసం ఉంటున్న ఇంటి వివరాలను పంచాయతి రికార్డులో నమోదు చేస్తే ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరిస్తామన మాచ్నూర్ గ్రామానికి చెందిన పలువురు మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ రాములకు వినతి పత్రం అందచేశారు. బుధవారం ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయంలో మాచ్నూర్ గ్రామస్థులు వినతిపత్రం అందచేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 3 దశాబ్దాలుగా ఉంటున్నా ఇండ్ల వివరాలను పంచాయతీ రికార్డులో నమోదు చేయకపోవడంతో తాము ఇంటి పన్నులు చెల్లించడంలేదని, అందుకు రికార్డుల్లో ఇంటి వివరాలు నమోదు చేస్తే పన్నులు చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచ్నూర్ వెంకటేశం, 30 మంది అర్జీదారులు ఉన్నారు.

## అల్గోల్ బైపాస్ రోడ్డుకు మరమ్మతులు

**జహీరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని అల్గోల్ బైపాస్ రోడ్డులో దెబ్బతిన్న రోడ్డుకు కాంగ్రెస్ నాయకులు బుధవారం మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. రోడ్డు పూర్తిగా చెడిపోయి ఉండటం, బ్రిడ్జి కాంట్రాక్టర్‌పనులు ఆపేయడంతో అటుగా ప్రయాణించేందుకు వాహన చోదకులు పాట్లు పడుతున్నారు. ప్రజలు పడుతున్న అవస్థలను గమనించిన కాంగ్రెస్ నాయకులు తాత్కాలికంగా మరమ్మతు పనులు ప్రారంభించారు. దాతల సహకారంతో కంకర డస్ట్, మొరం తెప్పించుకుని కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి మరమ్మత్తులు చేయిస్తున్నారు. కార్యక్రమంలో మంల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, నాయకులు జిల్లా మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యఓలు మొహమ్మద్ జమీలుద్దీన్, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



అల్గోల్ బైపాస్ రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, జూలై 31 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ పర్యటించచారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో పరిశుభ్రత కార్యక్రమాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ గుంతల్లో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్‌ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్లలో నీరు నిలువ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువగల చిన్నపాత్రల్లో నీటికి ఎప్పటికప్పుడు పారబోయాలన్నారు. వారికి ఒకసారి నీటి పాత్రలను శుభ్రపరించి నీటిని నింపుకోవాలని, ఇళ్లలో వాడే కూలర్స్, ఫ్రిజ్, ఏసీలలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిలువ ఉన్న నీటిలో లార్వాను గుర్తించాలని, ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని, ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించాను. పాడుబడిన బావులు, కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ, టైఫాయిడ్‌లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అవగాహన కల్పించాలన్నారు. నీలువ చేసిన పదార్థాలు, బయట తినుబండారాలకు దూరంగా ఉండి ప్రజలు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. అనంతరం పోతిరెడ్డి వనసర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో కృష్ణవేణి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్వేతకుమారి, కొల్చారం గ్రామ కార్యదర్శి అంజయ్య, పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచి సువర్ణ రమేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ రుప్లా నాయక్, ఈజీఎస్ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



అమ్మవారికి బోనాలు తీసుకెళుతున్న భక్తులు

## ఘనంగా ఆషాడ మాసం బోనాలు

**హుస్నాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆరెపల్లిలో జాంబవంతుల సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా బుధవారం పోచమ్మ, రేణుక ఎల్లమ్మలకు మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చి, కొంగు బంగారం చేసే దేవతలు రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లులు అన్నారు. తమ కుటుంబాలపై అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలని వేడుకుంటూ ప్రతీ ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తామన్నారు. భక్తితో ప్రజలు ఎలాంటి కోరికలు కోరినా తీర్చే మహిమ గల దేవతలకు బోనాలు సమర్పించడం తమ ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్ యక్రమంలో గడిపె సారయ్య, రామస్వామి, అంతయ్య, ఎల్లయ్య, లక్ష్మణ్, రాజు, గడిపె రాజు, సంజీవ్, గడిపె సతీష్‌కుమార్, సది, మహేందర్, రమేష్, సంజీవ్‌తో పాటు ఆది జాంబవంతుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు పెద్దశంకరంపేట గడికోట ముస్తాబు



బోనాల ఉత్స వాలకు ముస్తాబైన గడికోట

**పెద్దశంకరంపేట, జూలై 31 ప్రభాతవార్త:** ఆషాఢ మాసం ఉత్స వాలలో భాగంగా పెద్దశంకరంపేటలోని గడికోటలో మహాకాళి దుర్గామాత అమ్మవారికి శుక్రవారం నిర్వహించే బోనాల ఉత్స వాలకు గడికోటను సర్వాంగ సుందర్భంగా ముస్తాబు చచేస్తున్నారు. గడికోట ముందు భాగం నుండి మెట్లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు గడికోట లోపల సైతం శుభ్రపరిచారు. శుక్రవారం ఉదయం దేవుడి (శ్రీ సరస్వతి శిశు మందిర్) నుండి అమ్మవారి చిత్రపటం, తొట్టెలను భాజా భజంత్రాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని గడికోట ఉత్స వ సమితి సభ్యులు కోరారు.

## పేద విద్యార్థినికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు

**మర్కుక్, జూలై 31 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకొని పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి మెదక్ పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజినీరింగ్‌లో సీటు పొందిన పేద విద్యార్థిని కె.అంజలి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ బృందం ఆ విద్యార్థినికి బుధవారం ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థిని తండ్రి కర్రోల్ల బిక్షపతి ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థిని అంజలి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఇంజనీరింగ్ పూర్తి చేస్తానని సంతోషంగా తెలిపింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ అంజలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయినిలు జి.లావణ్య, భ్రమరాంబలు విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు పి.భూజాత, సిహెచ్.నరహరిప్రసాద్, సిహెచ్.రమేష్, పి.పద్మారెడ్డి, ఏ.నాగేశ్వర్‌రావు, ఆర్.శ్రీనివాస్‌రావు, లయన్ ఎం.రమణారావు, గణేష్, సిద్దయ్య, మాధవి, బుచ్చయ్య, మునీర్, ఫౌజియా, శ్రీలత, సిఆర్‌పి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణ్

## ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లక్ష్మణ్

**హుస్నాబాద్, జూలై 31, ప్రభాతవార్త :** ప్రభుత్వ హాస్టల్లలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం హుస్నాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టల్లను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్ అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్‌లకు ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించి పక్కా భవనాలు కట్టించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బన్ని, వంశీ, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్‌పిటిసి సొంత నిధులతో బోరుబావి తవ్వకం



రత్నాపూర్‌లో బోరుబావి తవ్వకాన్ని ప్రారంభిస్తున్న మహేష్‌గుప్త

**శివ్వంపేట, జూలై 31 ప్రభాతవార్త:** మండలంలోని రత్నాపూర్ గ్రామంలో కొన్ని రోజులుగా నీటి సమస్య ఉందన్న విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త సొంత నిధులతో బోరుబావి వేయించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అడగగానే గ్రామానికి బోరుబావి వేయించిన మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్తకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొగ్గుల సాలమ్మ, శంకర్, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీనర్సయ్య, నాయకులు అశోక్, రవీందర్‌గౌడ్, భాస్కర్, బాలేష్, కుమ్మరి వీరేష్, బోలా భాస్కర్, శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి

### గజ్వేల్ ఎడిఎ బాబునాయక్

**రాయపోల్ జూలై 31 ప్రభాతవార్త :** రైతులు సాగు చేసుకుంటున్న పంటల వివరాలను వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబునాయక్ అన్నారు. బుధవారం ఆయన రాయపోల్ మండలంలోని ఎల్కల్, వడ్డేపల్లి, అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాలలోని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఏ పంటలు సాగుచేస్తున్నారనే విషయాలను తమ ఏఈవోల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో పంటల నమోదు కాకుంటే ధాన్యం కొనుగోలు చేయడానికి అవకాశం లేకుండపోతుందని అన్నారు. అదే విధంగా కొత్తగా పాసుబుక్ వచ్చిన వారు రైతు బీమా చేసుకొని వారు తమ వ్యవసాయ అధికారిని సంప్రదించాలని చూచించారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**వెల్దుర్తి, జూలై 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వెల్దుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వసంత్ విహార్‌లో సిపిఎం బస్తీబాట



వసంత్ విహార్ కాలనీలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

**జహీరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక వసంత్ విహార్ కాలనీ వాసులు నిత్యం పాట్లు పడుతున్నారని సిపిఎం ఏరియా కమిటి సభ్యులు ఎస్ మహిపాల్ అన్నారు. బుధవారం పట్టణంలోని వసంత్ విహార్ కాలనీలో సిపిఎం బస్తీబాట నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దత్తగిరికాలనీ, చెన్నారెడ్డినగర్, ఆదర్శనగర్, వసంత్ విహార్ తదితర కాలనీల్లో సిపిఎం నాయకులు పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్లు, మురుగుకాల్వలు లేక ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దత్తగిరి కాలనీలోని ప్రగతి హాస్పిటల్‌కు, చెన్నారెడ్డినగర్, వసంత్ విహార్ కాలనీల్లోని పాఠశాలలకు వెళ్లేందుకు రోడ్లు సరిగా లేవని, చినుకు పడితే రోడ్డు చిత్తడిగా మారుతుందని, కాలినడకన సైతం అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లోని ఓపెన్ ప్లాట్‌లలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని, విషపురుగులు ఎక్కడ కాటేస్తాయో అన్న భయంతో ప్రజలు నిత్యం రోజులు వెళ్లదీస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈగలు, దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఆయాకాలనీల్లో సిసి రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించాలని మహిపల్ సూచించారు.

కార్యక్రమంలో సిపిఎం నాయకకులు సతీముద్దీన్, నరేష్, రాజు, ముతాబీర్, శివరామ రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ అమరవీరుడు ఇషాన్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

## తెలంగాణ అమరవీరుడు ఇషాన్‌రెడ్డికి ఘననివాళులు

**న్యాల్‌కల్, జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుడు మండలంలోని బసంత్‌పూర గ్రామానికి చెందిన ఇషాన్‌రెడ్డికి బిఆర్ఎస్ నేతలు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మల్గి గ్రామంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఇషాన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదరాబాద్‌లో బిటెక్ విద్యను అందుకుంటున్న ఇషాన్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మాహుతి చేసుకున్న విషయం పాఠకులకు విదితమే. ఇసాన్‌రెడ్డిని తెలంగాణ వాసులు కలకాలం గుర్తించుకుంటారని మల్గి తాజా మాజీ సర్పంచ్ జొడ్గొండ మారుతి, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీపతి శివానంద్, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు సిద్దారెడ్డి, యువ నాయకులు మాణిక్, సాగర్, నగేష్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్‌ను తిరిగి బాధితుడికి అప్పగించిన ఎసై

**సిర్గాపూర్, జూలై 31, ప్రభాతవార్త:** పక్షం రోజుల క్రితం ఇంట్లో నుంచి పోయిన సెల్‌ఫోన్‌ను బుధవారం ఎస్ఐ బాధితుడికి అప్పగించారు. ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని లొంక తండాకు చెందిన నేనావత్ పండరికి చెందిన ఫోన్ ఇంట్లో నుంచి ఫోన్ మాయం కావడంతో పండరి వెంటనే సీయర్ పోర్టల్‌లో అప్లై చేశాడన్నారు. ఫోన్‌ను తస్కరించిన వ్యక్తి దొంగలించిన ఫోన్‌ను ఆన్ చేయడంతో ఫోన్ ఎక్కడుందో ట్రేస్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫోన్‌లను బిల్లులు లేకుండా, ఫోన్ డబ్బాలు లేకుండా ఎవరూ ఫోన్‌లను కొనుగోలు చేయవద్దన్నారు. బిల్లులు లేకుండా ఫోన్లు అమ్ముతున్నారని అవి దొంగ ఫోన్‌లుగా గుర్తించాలన్నారు. దొంగఫోన్‌లను కొనుగోలు చేస్తే దొరికి పోవడం తధ్యమన్నారు. ఫోన్‌లు పోగొట్టుకున్న వారు వెంటనే కొత్త సిమ్ తీసుకుని మీసేవలో అప్లై చేసిన రిసిప్ట నెంబర్‌తో సిఐఈర్ పోర్టల్‌లో అప్లై చేసుకోవాలని ఎస్ఐ సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్ టౌన్, జూలై 31, ప్రభాతవార్త :** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కౌన్సిలర్ కొంకటి నళినిరవి ఆధ్వర్యంలో సఫాయి అప్నా బిమారీ భగావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న తడి చెత్త, పొడిచెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన వారితో మాట్లాడుతూ వాటర్ ట్యాంకులతోపాటు ఇండ్ల బయట ఉన్న పాడుబడ్డ వస్తువులలో ఎక్కువ రోజులుగా నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవ ఇన్‌స్పెక్టర్ జాలిగం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

### -మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, జూలై 31 ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో నూతన బ్యాంకు శాఖలు ఏర్పాటు కావడం హర్షణీయమని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్‌పరిధిలోని నవ్యకాలనీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈనాడు బ్యాంకు శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నుండి మున్సిపాలిటీగా ఎదిగిన అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం వివిధ బ్యాంకులు తమ శాఖలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ గోపీచంద్, సీఈవో తులసిప్రసాద్, కౌన్సిలర్ కృష్ణ, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, సీనియర్ నాయకులు తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, చౌటకూరి మహిపాల్‌రెడ్డి, దాస్‌యాదవ్, తుమ్మల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**శివ్వంపేట, జూలై 31 ప్రభాతవార్త:** మండలంలోని దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కుల్ల సత్యనారాయణ భార్య మరణించినందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త బాధిత కుటుంబాన్ని పరామర్శించి 8 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, బాధిత కుటుంబానికి సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పోచయ్య, మధు, రాజు, లింగం, నాగేందర్, వేణు, నెల్లూరు, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ఇసుక డంప్‌ను సీజ్ చేసిన పోలీసులు

## అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్ సీజ్

**హుస్నాబాద్ రూరల్, జూలై 31, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామ శివారులోగల షణ్ముక రైస్‌మిల్ వెనకాల గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ఇసుక డంప్ చేశారని విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం రాత్రి సిద్ది పేట టాస్క్‌ఫోర్స్, హుస్నాబాద్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులుతీసుకోకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి లాంటివి అక్రమ రవాణాతో పాటు పేకాట. జూదం, గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలు విక్రయించినట్లు ఎవరికి తెలిసినా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు 8712667445, 8712667447, 8712667446 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఇసుక డంప్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**సిద్దిపేట రూరల్(బెజ్జంకి), జూలై 31, ప్రభాతవార్త :** బెజ్జంకి మండల పరిధిలోని గూడెం గ్రామంలో అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, బెజ్జంకి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. అదే గ్రామానికి చెందిన గుండెల్లి శ్రీనివాస్ ఇంటి అవరణలో ప్రభుత్వ అనుమతి, వే బిల్లులు లేకుండా 40 టన్నుల ఇసుకను అక్రమంగా డంప్ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్, బెజ్జంకి పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్న దృశ్యం